



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 217 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 12 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :217 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 12 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది

- రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం తాకట్టు పెడుతోందన్న అమర్నాథ్
- ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని

మిగతా 2లో

# టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు...



- కార్యకర్తలతో 'కాఫీ కబుర్లు' పేరుతో సీఎం చంద్రబాబు సమావేశం
- క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం
- క్వాంటం టెక్నాలజీతో ఏపీని అభివృద్ధి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గిస్తున్నామన్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు. క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటం టెక్నాలజీతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తాం" అని వెల్లడించారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని, తమ ప్రభుత్వం ఛార్జీలను తగ్గిస్తోందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోగా, తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి తెలిపారు.
సమగ్ర నీటి నిర్వహణ ద్వారా ప్రాజెక్టులను నింపామని, మే 15 నాటికే పంటలకు నీరు అందిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి కులానికి దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు.



## మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- జిమ్ లో మంత్రి టీజీ భరత్ కఠినమైన వర్కౌట్లు
- ఆయన కసరత్తులను రాష్ట్ర పెట్టుబడులతో ముడిపెట్టిన లోకేశ్
- అడ్డంకులు దాటుతూ పెట్టుబడులకు అనువైన వాతావరణం సృష్టిస్తున్నారని వ్యాఖ్య
- వీడియోను పంచుకున్న వైనం

మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికరమైన రీతిలో ప్రశంసలు కురిపించారు. జిమ్‌లో టీజీ భరత్ కఠినమైన వ్యాయామాలు చేస్తున్న వీడియోను షేర్ చేసిన లోకేశ్, ఆయన కసరత్తులను రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణంతో ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కలిగిస్తున్నాయి. టీజీ భరత్ జిమ్‌లో జంపింగ్స్ తో కూడిన వర్కౌట్ చేస్తున్న వీడియోను



## కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

### కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- బ్రేకులు ఫెయిల్ కావడంతో కారుపై బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్
- ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు.. ఒకరు అక్కడికక్కడే మృతి
- క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను తొలగించి మృతదేహాన్ని వెలికితీత
- ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద శని వారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బ్రేకులు విఫలం కావడంతో ఓ సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి బీఎండబ్ల్యూ కారుపై బోల్తా పడింది.

మిగతా 2లో

## ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక
- వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం
- ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద బీమా రూ. 10 లక్షలకు పెంపు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో సముద్రంలో చేపల వేటపై నిషేధం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిషేధం కొనసాగుతుంది. ఈ మేరకు రాష్ట్ర మత్స్యశాఖ అధికారికంగా

మిగతా 2లో





## అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

- అప్పుల ఊబిలో బైడెన్ కుమారుడు హంటర్
- దేశం విడిచి విదేశాల్లో నివసిస్తున్నట్లు వెల్లడి
- న్యాయవాదుల ఫీజులు కూడా చెల్లించలేని దీనస్థితి
- దాదాపు రూ.158 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు సమాచారం
- దక్షిణాఫ్రికాలో ఉండొచ్చని అధికారుల అనుమానం

మిగతా 2లో

## 'వి వి గన్'గా మార్చుకోండి

### జగన్ పార్టీపై హోంమంత్రి అనిత సెటైర్స్



పెన్ పవర్ డెస్క్:రాజకీయ స్వార్థం కోసం కన్నతల్లిని, చెల్లెలిని కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి

మిగతా 2లో

# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు



- బెంగాల్ సభల్లోని ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదన్న ప్రధాని
- మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు ఖాయమని జోస్యం
- టీఎంసీ 15 ఏళ్ల పాలనలోని అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న మోదీ
- తొలి కేబినెట్ భేటీలోనే ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

**బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ**

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం

మిగతా 2లో



## ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

### జేడీ వాన్స్ కు స్వాగతం పలికిన షరీఫ్

- శాంతి స్థాపన కోసం అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు
- పాక్ ప్రధాని షెహబాజ్‌తో అమెరికా వైస్ ప్రెసిడెంట్ భేటీ
- శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్
- ప్రాంతీయ శాంతి స్థాపనే లక్ష్యంగా ఈ చర్చలు
- భేటీలో పాల్గొన్న జేడీ వాన్స్, జారెడ్ కుష్నర్

మిగతా 2లో

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

- దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌కు చెక్
- బ్రహ్మోస్ కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు
- అమెరికా భద్రతా హామీలపై సందేహాలు పెరగడంతో భారత్ వైపు చూస్తున్న దేశాలు
- భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి కొనుగోలుకు ఇండోనేషియా నిర్ణయం
- ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ అందించిన భారత్, వియత్నాంతోనూ చర్చలు


మిగతా 2లో



## 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

- ఢిల్లీలో పెట్రోల్ టూ-వీలర్లకు చెక్.. 2028 నుంచి రిజిస్ట్రేషన్ల బంద్!
- 2027 జనవరి నుంచే పెట్రోల్, సీఎన్‌జీ ఆటోల రిజిస్ట్రేషన్లు బంద్
- కొత్త ఈవీ టూవీలర్ కొంటే రూ.30,000 వరకు సబ్సిడీ
- పాత పెట్రోల్ వాహనాన్ని స్క్రాప్ చేస్తే రూ.10,000 అదనపు ప్రోత్సాహకం
- వాయు కాలుష్యం నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# మహనీయుల స్ఫూర్తితో కుల వివక్షను తరిమికొడదాం

'కుల వివక్ష ఇప్పుడు ఎక్కడుంది? ఇప్పుడంతా మారిపోయింది అందరూ కలిసి తింటున్నారు. కలిసి తిరుగుతున్నారు. హోటళ్లలో, జాతర్లలో, ఉత్సవాల్లో అన్నింట్లో కలిసే ఉంటున్నారు. ఇంకెక్కడుంది?' ఈమధ్య మనువాదుల నుండి ఈ మాటలు వినిపిస్తున్నాయి. మోడీ పాలనలో దేశం చాలా మారిందంటున్నారు. వివక్ష లేనే లేదంటున్నారు. కానీ?నేటికీ నిచ్చెన మెట్ల కుల జాఢ్యం అణగారిన ప్రజల్ని పట్టి పీడిస్తూనే ఉంది.మాలమాదిగ పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉంది. అయితే గతంలో ఉన్నంత మొరటుగా ఇప్పుడు లేకపోవచ్చు కానీ, కులవివక్ష రూపం మార్చుకుని మరో రూపంలో కొనసాగుతున్నది. శాస్త్ర, సాంకేతిక రంగం ఇంత అభివృద్ధి చెంది మంచి ఫలితాలు సాధిస్తుంటే ఇదేం కులవివక్ష అనుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందు, వచ్చిన తర్వాత కొనసాగడానికి అగ్రవర్ణాల ఆధిపత్యంతో నడిచే పాలక ప్రభుత్వాలే కారణమని చెప్పవచ్చు.మన రాష్ట్రంలోనూ దళితులపై దుర్మార్గమైన దాడులు, దౌర్జన్యాలు, లైంగిక అకృత్యాలు, హత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాతీయ నేర విభాగం నివేదికలు తెలుపుతున్నాయి. నగరాల్లో శాకాహారులకు మాత్రమే ఇళ్లు అద్దెకిస్తారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు అద్దెకు ఇవ్వరు. పైగా 'శాకాహారులకు మాత్రమే ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని తమ ఇంటి గోడలు, గేట్‌లకు బోర్డులు పెడుతున్నారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 164 రకాల కులవివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. పరిష్కారం కోసం సూచనలు చేసింది. కమిషన్ ఏర్పాటు చేసిన పాలకులు ఆ సూచనలను చిత్తశుద్ధితో అమలు చేయాలి కదా! నేటికీ పున్నయ్య సిఫారసు చేసిన నలభై అంశాల్ని సర్కార్ పట్టించుకోవడమే లేదు. ఫలితంగా నేటికీ కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయి. పున్నయ్య కమిషన్ చేసిన సిఫారసుల్లో ప్రధానమైనది?వారంలో ఒకరోజు ప్రభుత్వ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కుల వివక్షను గుర్తించి దాన్ని రూపుమాపడానికి ప్రయత్నించడం. కానీ ఎక్కడా ఆ సిఫారసు అమలుకు నోచుకోవటం లేదు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెల చివరి రోజు కుల వివక్ష, అంటరానితనంపై చైతన్య సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నది. కానీ దాన్ని ఎక్కడా అమలు జరపటం లేదు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగిన సందర్భంలో ఏకైక రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తున్నారు. 41 సి.ఆర్.పి.సి కింద స్టేషన్ బెయిలిస్తూ దాడులు మరింతగా పెంచడానికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ఆరెస్సెస్-బిజెపి మనువాద మతోన్మాద విధానాలు పల్లెల వాతావరణాన్ని చెదరగొడుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనాన్ని మరింతగా విస్తృత పరుస్తున్నాయి. చినజీయర్ స్వామి లాంటి వారు 'కులం ఉండాల్సిందే, కులం పోకూడదు. ఒక మనిషి శరీరానికి కాళ్లు రెక్కలు ఎంత అవసరమో, దేశానికి కులాలు అంత అవసరం' అని ప్రబోధిస్తున్నారు. గ్రామ సీమల్లో దళితులు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే?దానికి పోటీగా ఆరెస్సెస్ వారు?ఇతరులను రెచ్చగొట్టి, ఇతర నాయకుల విగ్రహాలను పెట్టి ప్రజల మధ్య ఘర్షణలను సృష్టించి కులాల కుంపటిని రగిలించి రాజకీయాలు నడుపుతున్నారు. పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతుల సందర్భంగా దండలేసి దండాలు పెట్టి వారి ఆశయాలు నెరవేర్చినట్టు భావిస్తుంటారు కొందరు. కానీ పూలే, అంబేద్కర్ తమ వ్యక్తిగత జీవితంలో అనుభవించిన కుల వివక్షను పారదోలటానికి ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలు నిర్మించారు. వాటి గురించి మాత్రం ఆలోచించరు. పూలే-అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తున్న కె.వి.పి.ఎస్?నేటికీ కొనసాగుతున్న కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలను చేయసాగింది. అందులో భాగంగానే ఈ నెల 11 (పూలే జయంతి) నుండి 14 (అంబేద్కర్ జయంతి) వరకు ఈ ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. క్షేత్ర స్థాయిలో కుల వివక్షపై సమగ్ర సర్వేలు చేసి ప్రత్యక్ష ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించాలని సంఘం నిర్ణయించింది. సమాజహితం కోరుకునే వ్యక్తులు, శక్తులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈ ఉద్యమాల్లో పాలుపంచుకోవాలని కె.వి.పి.ఎస్ పిలుపునిస్తోంది. చాప కింద నీరులా పాకుతున్న మనువాద సంస్కృతి, కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా రూపుమాపబడాలంటే ప్రజలు ఐక్యంగా పూనుకోవాలి. వీటిని ప్రతిఘటించి పారదోలాలి.

# అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది

- మొదటి పేజి తరువాయి

అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

: దేశ రాజధానిలో కాలుష్యానికి చెక్‌పెట్టేలా.. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మొగ్గు చూపేలా దిల్లీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వెహికిల్ ముసాయిదా పాలసీ (2026-30)ని దిల్లీ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది . ఇందులో కీలక ప్రతిపాదనలు ఇవే..

2027, జనవరి ఒకటి నుంచి ఎలక్ట్రిక్ త్రీ వీలర్‌ల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది. ఆ తర్వాత టూవీలర్స్‌ను ఆ జాబితాలోకి తీసుకువస్తారు. ఏప్రిల్ 1, 2028 నుంచి ఎలక్ట్రిక్ మోడల్స్ రిజిస్ట్రేషన్‌ను మాత్రమే అనుమతించనున్నారు. దిల్లీ నగరంలో పెట్రోల్, డీజిల్ వాహనాలను క్రమంగా తగ్గించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం.ప్రజలను ఈవీ కొనుగోళ్ల వైపు మళ్లించేందుకు ప్రోత్సాహకాలను దిల్లీ రవాణా శాఖ ప్రతిపాదించింది. ఈవీల్లోకి మారితే విద్యుత్ వినియోగం పెరుగుతుంది గనక రూ.2.25 లక్షల విలువైన టూవీలర్‌ను కొంటే.. ఒక కిలోవాట్‌అవర్‌కు రూ.10వేల నుంచి రూ.30 వేల వరకు ప్రోత్సాహకం అందనుంది. త్రీవీలర్ ఈవీలకు తొలి ఏడాది రూ.50వేలు లభిస్తాయి. క్రమంగా ఆ మొత్తం తగ్గుతూ వస్తుంది. పాతవాహనాలు తుక్కుగా మార్చి, ఈవీల్లోకి మారినా ఈ ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఈవీల కోసం ప్రభుత్వం ఛార్జింగ్ సౌకర్యాలను భారీగా పెంచనుంది.

ఈ కొత్త ప్రతిపాదనలను అభిప్రాయ సేకరణ కోసం 30 రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉంచారు. వాటిని పరిగణనలోకి

తీసుకొని తర్వాత తుదిరూపు ఇవ్వనున్నారు. కాగా.. ప్రతి శీతాకాలం దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. దాంతో అక్కడి ప్రజలు శ్వాస సంబంధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది.ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ాా2/ాణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది.ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది.ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి.

భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు

- మొదటి పేజి తరువాయి

విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు.తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.

చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ

స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

## కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఓ న్యాయవాది అక్కడికక్కడే మృతి చెందారు.వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ వైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ కీసర టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే బ్రేకులు పని చేయలేదు. దీంతో అదుపుతప్పిన ట్యాంకర్, ముందు వెళుతున్న కారు (టూ 09 ఖీ 6662) మీదకు దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ ట్యాంకర్ కింద కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ట్యాంకర్‌ను తొలగించేందుకు క్రేన్లు, జేసీబీలను రంగంలోకి దించారు. సుమారు గంటపాటు శ్రమించి ట్యాంకర్‌ను పక్కకు తీసి, కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీశారు. వాహన రిజిస్ట్రేషన్ ఆధారంగా కారు యజమాని హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడకు చెందిన హైకోర్టు న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ దేశాన్ని వీడినట్లు తెలుస్తోంది. హంటర్ బైడెన్ విదేశాల్లో నివసిస్తున్నట్లు ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్న విషయంపై తనకు కూడా స్పష్టత లేదన్నారు. తనకు చెల్లించాల్సిన 50,000 డాలర్ల బకాయిలను కూడా చెల్లించలేదని తెలిపారు. అమెరికాలో 17మిలియన్ డాలర్ల (దాదాపు రూ.158కోట్లు) అప్పు ఉన్న సమయంలో హంటర్ యూఎస్‌ను వీడడం గమనార్హం. తాను అప్పుల్లో కూరుకుపోయినట్లు హంటర్ బైడెన్ గతేడాది ఓ ఇంటర్వ్యూలోనూ వెల్లడించారు. హంటర్ బైడెన్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉండే అవకాశం ఉన్నట్లు అమెరికా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**హంటర్‌పై కేసులు..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తనవద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కేసు నమోదైంది.

అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో 2024 జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అమెరికా అధ్యక్ష పీఠం నుంచి దిగిపోయే సమయంలో జో బైడెన్ (జీశీవ దీఱనవఅ) అక్రమ ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదించారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆరోపించారు.

# మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ వీడియోకు ఆయన ఓ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించారు. "రాష్ట్రంలో అత్యుత్తమ పెట్టుబడి వాతావరణాన్ని అందించడానికి మా పరిశ్రమల మంత్రి టీజీ భరత్ గారు ఇలా అడ్డంకులను దాటుతున్నారు" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో పాటు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'చూజ్ స్పీడ్ చూజ్ ఏపీ' అనే హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

# ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి స్థాపనే లక్ష్యంగా అమెరికా, ఇరాన్ మధ్య కీలక చర్చలకు అంతా సిద్ధమైంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ ఈ చర్చలకు వేదికగా నిలిచింది. ఈ చర్చల ప్రారంభం సందర్భంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, పాకిస్థాన్ ప్రధానమంత్రి ముహమ్మద్ షెహబాజ్ షరీఫ్‌తో శనివారం సమావేశమయ్యారు.ఈ భేటీలో వాన్స్‌తో పాటు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ప్రధాని షరీఫ్‌కు సహాయకులుగా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, అంతర్గత వ్యవహారాల మంత్రి మోహసిన్ రజా నఖ్వీ హాజరయ్యారు. ఇరు దేశాల ప్రతినిధులు నిర్మాణాత్మక ధోరణితో చర్చల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం పట్ల పాక్ ప్రధాని ప్రశంసించారు.ఈ చర్చలు ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికి ఒక మెట్టుగా నిలుస్తాయని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతి పునరుద్ధరణ కోసం ఇరు దేశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. అంతర్జాతీయంగా ఉత్కంఠ రేపుతున్న ఈ చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం లభిస్తుందని పలు దేశాలు ఆశిస్తున్నాయి.

# 'వి వి గన్'గా మార్చుకోండి

- మొదటి పేజి తరువాయి

మోసం చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాన్ని సైతం రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్నారని ఆమె ఆరోపించారు. విభజన సమయంలో సోనియా గాంధీ తో లాలూచీ పడి జగన్ బెయిల్ తెచ్చుకున్నారన్నారని తెలిపారు. తన కోసం పాదయాత్ర చేసిన షర్మిలను సైతం పక్కన పెట్టడం ఆయన నైజానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తన ఐదేళ్ల పాలనలో విశాఖ లో భూకబ్జాలకు పాల్పడ్డారని , ఆ దెబ్బతో పెట్టుబడిదారులు వెనక్కి వెళ్లిపోయారని హోంమంత్రి అనిత విమర్శించారు. వైసీపీ కి "వి వి గన్" అని పేరు మార్చుకుంటే బాగుంటుందని అనిత సలహా ఇచ్చారు. ప్రజలకు సినిమా చూపిస్తానన్న జగన్‌కు, ఎన్నికల్లో ప్రజలే అసలైన సినిమా చూపించారని ఆమె ఎద్దేవా చేశారు.

# ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు

- మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. సముద్ర జీవ సంపద పరిరక్షణలో భాగంగా ఏటా ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.సంతానోత్పత్తి కోసమే ఈ విరామం ప్రతి ఏటా ఏప్రిల్, మే, జూన్ నెలల మధ్య కాలం చేపలు, ఇతర సముద్ర జీవుల సంతానోత్పత్తికి అత్యంత కీలకమైన సమయం. ఈ నేపథ్యంలో సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు, మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ఏటా ఈ వేట విరామాన్ని ప్రకటిస్తుంది. ఈ సమయంలో మత్స్యకారులు ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించి వేటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానాతో పాటు వారి వలలను స్వాధీనం చేసుకుని, బోటు రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తారు.చేపల వేట విరామ సమయంలో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఏప్రిల్ 17 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వివరాల సేకరణ చేపట్టనున్నారు. ఇది కాకుండా వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ సబ్సిడీ, రాయితీపై ఇంజిన్లు, వలలు, తెప్ప వంటి పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యంగా మోటార్ ఇంజిన్ల కొనుగోలుపై 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. భారీగా పెరిగిన బీమా సౌకర్యం మత్స్యకారుల భద్రతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని భారీగా పెంచారు. గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ఈ బీమాను ఇప్పుడు రూ. 10 లక్షలకు పెంచారు. అలాగే, సాధారణ మరణం లేదా ప్రమాదం సంభవించినా కార్మిక శాఖ ద్వారా రూ. 2 లక్షల పరిహారం అందుతుంది. ఈ బీమా సౌకర్యాలు పొందాలంటే మత్స్యకారులు తప్పనిసరిగా సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. అలాగే, ఫిషింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు కలిగి ఉండి, మత్స్యశాఖ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయాలను లేదా గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

# మాలకొండలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

## అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

హిందూ ధర్మంపై ముప్పేట దాడి జరుగుతోందని, హిందువులందరూ కలిసికట్టుగా ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని దాసరి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమైన దేవాలయాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్త దేవాలయాలను నిర్మించడం, పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ, ధార్మిక సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, అర్చకులకు జీతాలు, ఆలయాలకు ధూపదీప నైవేద్యాలకు నిధులు విడుదల లాంటి కార్యక్రమాలను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపడుతోందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. అనంతరం కనిగిరి ఆర్డీవో ఎం.శివరామిరెడ్డి, దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో చంద్రశేఖర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఉప్పుటూరి కొండపనాయుడు, రిటైర్డ్ డిఈ మంచిరాజు మురళీమోహన్, రిటైర్డ్ హెచ్ఎం ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు ధార్మిక సదస్సులో మాట్లాడారు. పలువురు భక్తులకు భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. దేవస్థానంలో కొండ పైన 4 లక్షల రూపాయలతో పామూరు మండలానికి చెందిన దాతలు యలమూరి శేషగిరిరావు ప్రతిమ దంపతులు నిర్మించిన పోలీస్ అవుట్ పోస్ట్ ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. ధార్మిక సదస్సు అనంతరం దాసరి శ్రీనివాసులు, ఎమ్మెల్యే నాగేశ్వరరావు తదితరులు స్వామి అమ్మవార్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు, అధికారులు వారికి స్వాగతం పలికారు. తర్వాత అన్నదాన సత్రంలో భక్తులతో మాట్లాడి, ప్రసాదాల నాణ్యత గురించి ఆరా తీశారు. కొండకింద లడ్డుప్రసాదం ట్రేలు ప్లాట్ ఫారంను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. హైదరాబాద్ కు చెందిన చేబ్రోలు బాబూరావు, సుజాత దంపతులు వారి కుమారులు మధుసూదన్, మణిదీప్ పేరుమీద12.5 లక్షల రూపాయలు ఖర్చుచేసి దీనిని నిర్మించారు.

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**

మాలకొండపై దేవస్థానం దుకాణాలు కాకుండా, ఇతరులు అనధికార షాపులు నిర్వహిస్తుండాన్ని ఎమ్మెల్యే గమనించారు. అమ్మవారి ఆలయం దగ్గర కూడా అదే పరిస్థితి చూశారు. గతంలో అనేకసార్లు వీటిని తొలగించాలని సూచించినప్పటికీ ఎందుకు పట్టించుకోవడంలేదని ఈవో చంద్రశేఖర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. అలాగే కొండ క్రింద వాహనదారుల దగ్గర అధిక రేట్లు వసూలు చేస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించి పాటదారులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. దేవస్థానం సూచించిన రేట్లు మాత్రమే వసూలు చేయాలని గట్టిగా మందలించారు. అధికారులు ప్రతివారం తప్పనిసరిగా తనిఖీలు చేసి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నేతలు పెగడ శ్రీనివాసులు, కాకుమాని హర్ష, కామినేని అశోక్, మోహన్, శనివారపు మాల్యాద్రి, కూడలి భాస్కర్ తదితరులు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెంట ఉన్నారు.



పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# 20 లక్షల సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటే లక్ష్యం

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి






**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 11**

రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మార్కాపురం మండలంలోని పెద్ద యాచవరం గ్రామంలో శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, మార్కాపురం గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహ రెడ్డి లతో కలిసి పీ ఎం సూర్య ఘర్ సోలార్ రూట్ టాప్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి రూ 1200 కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా వారి ఇంటి పైనే ఏర్పాటు చేసి అక్కడే విద్యుత్ ఉత్పత్తి అయ్యేవిధంగా చర్య తీసుకుంటున్నామన్నారు. దీని ద్వారా వారికి విద్యుత్తు లభించడంతోపాటు భవిష్యత్తులో దాన్ని అమ్ముకునేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. అదేవిధంగా బీసీలు, ఓసీలకు సైతం సబ్సిడీపై ఈ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మార్కాపురం జిల్లాలో ఈ పథకం కింద రూ.402 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా జిల్లాలో విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ దేశంలో ఈ పథకం కింద కోటి మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయన్నారు. మార్కాపురం జిల్లాలో 12,342 మంది లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులుగా చేర్చి వారికి విడతల వారీగా సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కే వెంకటేశ్వర్లు, ఈ ఈ నాగేశ్వరరావు, డీఈఈ సియా నాయక్, డీఎస్పీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్‌తో ప్రజల కష్టాలు


## నీటి కోసం ఆర్తనాదం - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం





**పుల్లలచెరువు పెన్ పవర్ ఏప్రిల్ 11**

పుల్లలచెరువు మండల కేంద్రంలో లో వోల్టేజ్ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ రోజురోజుకూ ఇబ్బందులకు గురిచేస్తుంది.మండల కేంద్రంలోని ఏపీజీబీ బ్యాంకు వీధిలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అస్థిరత, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ప్రజలు సాధారణ జీవనాన్ని కొనసాగించడం కష్టంగా మారింది.గ్రామంలో సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ, గృహాల్లో మోటార్లు ఆన్ చేసిన సమయంలో కేవలం 100 నుండి 120 వోల్టేజ్ మాత్రమే వస్తుండటంతో అవి పనిచేయకుండా నిలిచిపోతున్నాయి. ఫలితంగా తాగునీరు, గృహ అవసరాల కోసం కావాల్సిన నీటిని సైతం పొందలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పొలాల్లో పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్నాక కనీసం కాళ్లు కడుక్కోవడానికి కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నాం అంటూ గ్రామస్తులు బాధను వ్యక్తం చేస్తున్నారు.పగలు, రాత్రి అన్న తేడా లేకుండా తక్కువ వోల్టేజ్ కొనసాగుతుండటంతో ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయడం లేదు. ఎండలు మండుతున్న ఈ కాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వేడి ఎక్కువగా ఉండటంతో విద్యుత్ సరిగా లేక నిద్రపట్టక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది.ఫిర్యాదు చేస్తే వస్తామని చెబుతారు, కానీ ఎవరూ రారు. సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నీటి అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. అయితే లో వోల్టేజ్ కారణంగా మోటార్లు పనిచేయకపోవడం వల్ల బజార్ ప్రాంతంలో నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడం లేదా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యాన్ని తట్టుకోలేక గ్రామస్తులు ఇప్పుడు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. సమస్యను నేరుగా వివరిస్తూ తక్షణ పరిష్కారం కోరాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను స్థలంలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# మార్చిలోనే మంటలు దంచుతున్న ఎండలు

## గిద్దలూరులో భగ భగ మంటున్న భానుడు

## ఎండల తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరు పట్టణంలో భానుడు భగ భగ మంటూ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు . ఒకవైపు మండే ఎండలు, మరోవైపు వేడి గాడ్పులు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు భయకంపితులు అవుతున్నారు ఎండలు తీవ్ర రూపాపం దాల్చాయి. ఉదయం 10 గంటలకే వేసవి తాపం వెంటాడుతోంది. ప్రజలు ఇండ్లనుండి బయటికి రావటానికి భయపడుతున్నారు. ముసలి వారు, చిన్నపిల్లలు తల్లడిల్లి పోతున్నారు , 9 గంటలనుంచే జనాలు బయటికి రావటం మానేస్తున్నారు. దీంత్తో చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక బిక్కు బిక్కుబిక్కుమంతున్నారు . ఇప్పుడే ఇట్లా ఉంటే ఇక మే నెల ఎట్లా ఉంటుందో అని తలుచుకుంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మరమ్మతుల నెపంతో విద్యుత్ సరఫరాను గంటల తరపడి తీసి వేస్తుండటం తో ఫాన్లు , ఏ సీ లు పనిచేయక ఇటు ఇంట్లో ఉండలేక, అటు బయటికి రాలేక లబోదిబో మంతున్నారు. కాకుండా ఈ సమమ్యంలో నీటి సమస్య కూడా తలెత్తు తున్నాయి. ఇప్పటికే అనధికార విద్యుత్ కోతలు మొదలయ్యాయి. రాత్రి వేళల్లో తరచు విద్యుత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడుతున్నాయి. ఏది ఏమైనా ప్రచండ భానుడు ఉగ్ర రూపం దాల్చడంతో ప్రజలు ఎండల తీక్షణ కు గురై తల్లడిందిల్లీ పోతు న్నారు. పలు ప్రాంతాల్లో వాతావరణం లో మార్పులు వచ్చి వర్షాలు కురుస్తున్నాయి కానీ ఇక్కడ వర్షా భావం ఏర్పడింది ఈ పరిస్థితికి ప్రధాన కారణం ఏమిటంటే– పర్యావరణంలో జరుగుతున్న మార్పులేనని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు పచ్చదనంతో నిండిన ప్రాంతాల్లో చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేయడం వల్ల సహజ సమతుల్యత దెబ్బతింది. చెట్లు తగ్గిపోవడంతో భూమి ఉష్ణోగ్రతలను నియంత్రించే సహజ వ్యవస్థ బలహీనపడింది. దీని ఫలితంగా వేడి గాలులు (హీట్ వేవ్స్) తీవ్రంగా పెరుగుతున్నాయి. భూమి ఉపరితల ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది పూర్తిగా మానవ తప్పిదమే. అభివృద్ధి పేరిట చెట్లను తొలగించడం, పచ్చదనాన్ని తగ్గించడం వలన ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. చెట్లను నరికివేయకుండా కాపాడాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తులో ఇలాంటి తీవ్ర ఎండలను తగ్గించగలమని నిపుణులు సూచిస్తున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఎమ్మెల్యే ఇంటూరి ఘననివాళి





**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 11:**

సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కోవూరు రోడ్డులోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు,వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా ఆయనకి నివాళులు అర్పించడం జరిగింది.మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించిన తరువాత టీమ్ ఐ.యన్. అర్. సభ్యుల ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ ను ప్రజలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ వాణిజ్య విభాగ కమిటీ అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీను, కోటా కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, టీం ఐ.యన్. అర్. సభ్యులు, రాష్ట్ర టీడీపీ బీసీ మేదరి సాధికార సమితి సభ్యులు భవనాశి వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మా శివ, 31వ, వార్డు అధ్యక్షులు అత్తంటి శివ క్రిష్ణ, ఐ.టీడీపీ పట్టణ అధ్యక్షులు చుంచు వేణు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మచ్చా మనోహర్, శ్యామ్, ఫిరోజ్, రమణయ్య, పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, 32 వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్య నారాయణ,23 వ,వార్డు అధ్యక్షులు నాదెండ్ల మధు, జక్కుల శ్రావణ్ ,ఆటో యూనియన్ అధ్యక్షులు పీలా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను చెల్లింపుకు రాయితీ గడువు పొడిగింపు

***అవకాశం సద్వినియోగం చేసుకోవాలి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి కమీషనర్ రమణ బాబు***

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**



మున్సిపాలిటీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి ఆస్తి పన్ను బకాయిలు 50 శాతంరాయితీతో చెల్లించేందుకు ప్రభుత్వం ఈనెల (ఏప్రిల్ ) 30 వరకు గడువు పొడిగించారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని ఆస్తి దారులు బకాయిలు చెల్లించాలని కమీషనర్ ఈ వి రమణ బాబు తెలిపారు. కాకుండా రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను ముందుగానే చెల్లిస్తే ప్రభుత్వం ప్రోత్సహకాన్ని ప్రకటించారని తెలుపుతూ ఏప్రిల్ 30 లోగా మొత్తం పన్ను పూర్తిగా చెల్లిస్తే 5 శాతం ముందస్తుగా రాయితీ ఇస్తామన్నారు. ఈ సదవకాశం ఆస్తిదారులు గడువులోగా చెల్లించి, బకాయిలు 50 శాతం వడ్డీ రాయితీ, ముందస్తు గా 2026-27 కు పనుచెల్లిస్తే 5 శాతం రాయితీ పొంది మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమీషనర్ రమణ బాబు కోరారు.

# బీసీలకు దారి చూపిన మహానేత... ఘనంగా పూలే జయంతి -జాడి శ్వేత



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బిసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాడి శ్వేత మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేతగా పూలే చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# పొదిలిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొదిలిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం నాడు స్థానిక పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అటువంటి మహనీయుని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. ముందుగా ఇటీవల మరణించిన విశ్రాంత ఉద్యోగులు చీమలమర్రి రాధాకృష్ణమూర్తి, పాశం బాలయ్య, టి సి హెచ్ చెంచయ్య, షేక్ బాషా లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు వీరారెడ్డి, బాదుల్లా, ఎస్ . మ దార్ వలి, సి హెచ్ వి సుబ్బారావు, దాసరి గురు స్వామి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ. 9,55,163

**వలేటివారిపాలెం, పెన్ పవర్, ఏప్రిల్ 11**

అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 9,55,163 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# దాతల సహకారంతో ప్రజలకు చల్లని మజ్జిగ, మంచినీరు పంపిణీ

## సూర్య, గ్రీష్మలకు వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కమిటీసభ్యులు

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:**

మండల కేంద్రమైన గుడ్లూరులోని బస్టాండ్ సెంటర్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామసేవక్ మరియు యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కావలి వాస్తవ్యులు పబ్లిశెట్టి చెంచు వెంకట సుబ్బారావు కుమారుడు బాబా సూర్య, గ్రీష్మ దంపతుల తొలి వివాహ వార్షికోత్సవం ఆదివారం సందర్భంగా శనివారం చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించారు. దీనితో మండు వేసవిలో బాటసారులకు చల్లనిమజ్జిగ, మంచినీరు పంపిణిచేశారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులలో ఒకరు అయినటువంటి ఎయిర్టెల్ చిన్నా మాట్లాడుతూ గుడ్లూరుకు చెందిన యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ మరియు నేత్రపురి శ్రీరామసేవక్ సంయుక్త ఆధ్వర్యంలో వేసవికాలం ముగిసే వరకు ప్రతిరోజు మంచినీటి చలివేంద్రశీ అందుబాటులో ఉంచామని ప్రయాణికులు వినియోగించుకోవాలని తెలియజేశారు. గత సంవత్సరం వేసవికాలం నుంచి మేము చేసే ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో పెట్టడం ద్వారా చూసినటువంటి పబ్బిశెట్టి సుబ్బారావు గత సంవత్సరం వేసవికాలంలో రెండు సార్లు చల్లని మజ్జిగ మరియు మంచినీరు పంపిణీకి



సహకరించారన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా చల్లని మజ్జిగ పంపిణీ మరియు మంచినీటి చలివేంద్రానికి వారి సహకారం అందించారని తెలిపారు. సుబ్బారావు లాగా గత సంవత్సరం సహకరించిన దాతలు అందరు ఈ సంవత్సరం కూడా సేవా భావంతో సహకరించాలని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా ముందుకు నడిచేలా చూడాలని కోరారు. రేపటి రోజు అనగా నేడు తొలి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నటువంటి దంపతులకు శుభాకాంక్షలు మరియు శుభ



ఆశీస్సులు తెలియజేశారు. అలాగే ఈ చల్లని మజ్జిగ మరియు మంచినీరు పంపిణీ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరిస్తున్న దాతలు అందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి సుధాకర్, ఎయిర్టెల్ చిన్న, అమరా మాల్యాద్రి, పూజిత మెడికల్స్ మనోహర్, రామిశెట్టి సురేష్, గోసల అశోక్, కె.కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనకు ,మహిళలు విద్యాభివృద్ధికి విశేష కృషిచేన మహానుభావుడు పూలే

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాలర్పించారు . ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే గురించి " ఎమ్మెల్యే వివరిస్తూ మహాత్మా జ్యోతీరావ్ పూలే (1827--1890) మహారాష్ట్రకు చెందిన ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు, , మహిళలు, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. జననం: 11 ఏప్రిల్ 1827, పూణే, మహారాష్ట్ర. సామాజిక కృషి: కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పోరాడారని. స్త్రీ విద్య , వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సత్యశోధక్ సమాజ్ అణగారిన వర్గాల హక్కుల కోసం 1873లో 'సత్యశోధక్ సమాజ్' (సత్య శోధకుల సమాజం)ను స్థాపించారని, సామాజిక సేవలకు గుర్తింపుగా 1888లో ఆయనకు 'మహాత్మా' అనే బిరుదు లభించిందన్నారు. జ్యోతి రావు పూలే 28 నవంబర్ 1890 లో మరణించారన్నారు . ఈ జయంతి వేడుకలో నియోజకవర్గ, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్‌లు, నాయకులు, బిసి నాయకులు తదితరులు జయంతి వేడుకలో పాల్గొన్నారు.

# శీలంవారిపల్లిలో ఘనంగా 16 రోజుల పండుగ



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన సీతారామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవాల అనంతరం 16 రోజుల పండుగను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.పండుగ సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబ సౌఖ్యశాంతులు కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తీసుకొచ్చిన నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వాదాలు అందించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పూజల సమయంలో ఆలయ ప్రాంగణం "జై శ్రీరాం" నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ కోదండ రామస్వామి



దేవస్థానం ప్రాచీన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రమని, సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వాముల ఆరాధనలో ప్రత్యేక ఆధ్యాత్మికత ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే శ్రీరామనవమి ఉత్సవాలు, అనంతర 16 రోజుల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. యువతరం కూడా ఈ సాంప్రదాయాలను కొనసాగించడం ఆనందదాయకమని, పండుగ ఏర్పాట్లను దేవస్థానం కమిటీ సభ్యులు సమర్థవంతంగా నిర్వహించగా గ్రామ పెద్దలు మహిళలు యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలేకు భారతరత్న ఇవ్వాలి




**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

సామాజిక న్యాయ ఉద్యమ పితామహుడు 19వ శతాబ్దపు శూద్రుల, అతి శూద్రుల ప్రవక్త, మహర్షి, మహాత్యాగి, మానవతావాది, కర్మయోగి, క్రాంతి దర్శకుడు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా, సామాన్యుడికి సామాజిక న్యాయం కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం, నిరంతరం పోరాటం సలిపిన మహాయోధుడు మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ అధ్యక్షతన జయంతి సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిపాదించిన సామాజిక సిద్ధాంతం మీద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని సమాజంలో అణగారిన అట్టడుగు వర్గాల కోసం పనిచేసిన జ్యోతిబాపూలే ఆచరణవాది అని కొనియాడారు. మహిళల విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి ఉపాధ్యాయురాలును చేసి బాలికలకు అణగారిన వర్గాలకు విద్య నేర్పిన మహానుభావుడు జ్యోతిబాపూలే అని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలేకు భారతరత్న పురస్కారం అందివ్వాలని, మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినోత్సవాన్ని అధికారిక సెలవు దినంగా ప్రకటించి ఆ మహనీయుల దంపతులను గౌరవించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని దళిత బడుగు బలహీన బహుజన వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ రఫీ, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరాం, రావులకొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, తల్లపనేని గోపి, గేరా.మనోహర్, షేక్ రహీం, తుళ్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత, తన్నీరు ధరణి,వరలక్ష్మి, ఆదాంబీ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు జ్యోతి రావు పూలే

## వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 11**

సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యభివృద్ధికోసం కృషి చేసిన సామాజిక విప్లవకారుడు జ్యోతి రావు పూలే అని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1873లొ మహాత్మా జ్యోతిరావ్ పూలే స్థాపించిన సత్యశోదకసమాజం కుల వివక్ష నిర్ములనకు, సమాజంలో సమానత్వ స్థాపనకు మార్గదర్శకంగా నిలిచిందని, పూలే బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అన్నారు. అప్పట్లోనే విద్యా విలువలు అందరికి తెలిపి విద్యా అందరి తలరాతలు మారుస్తుందని, 1848లొ బాలికలకోసం తొలి పాఠశాల ప్రారంభించాడని అన్నారు. జ్యోతిరావ్ పూలే చూపిన మార్గం ఎందరో దేశ నాయకులకు, సామాజిక సంఘ సంస్కర్తలకు మార్గ దర్శకత్వం అయ్యిందని, నేటి నాయకులు యువత కూడా ఆయన మార్గంలో దేశ సేవకోసం పని చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలొ నియోజకవర్గవైస్సార్సీపీ మండల కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం




**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

మండలంలోని పెద్ద వెంకన్నపాలెం అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. సూపర్ వైజర్ రిజ్వానా మాట్లాడుతూ తల్లి గర్భధారణ నుండి బిడ్డకు రెండు సంవత్సరాల కాలవ్యవధిని స్వర్ణమ దశ మొదటి 1000 రోజులు అంటారని, ఈ దశ తల్లి బిడ్డ ఆరోగ్యానికి అత్యంత కీలకమని, తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు మంచి పౌష్టికారం, డాక్టర్ సూచనలు మేరకు ఐరన్ క్యాల్షియం టాబ్లెట్స్ హెల్త్ చెకప్ పాటించాలని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, బిడ్డకు ఆరు నెలలు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. పిల్లలకు జంక్ ఫుడ్ కాకుండా ప్రోటీన్ ఫుడ్స్ అందించాలని తెలిపారు. అనంతరం పెద వెంకన్నపాలెం గ్రామంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విప్పగుంట సచివాలయం పరిధిలో ఉన్న అంగనవాడి కార్యకర్తలు వణిజకుమారి ప్రభావతి శ్రీదేవి ప్రసన్న నారాయణమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి రామకృష్ణ, ఉపాధ్యాయురాలు సృజన తదితరులు పాల్గొన్నారు.

# మై టిడిపి యాప్ లో రాణించిన అట్లూరి రామకృష్ణంరాజు

## సన్మానించిన టిడిపి నాయకులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం టిడిపి కార్యాలయంలో మై టిడిపి యాప్ ను సమర్ధవంతంగా వినియోగించి రాష్ట్ర స్థాయిలో టాప్ 10 పెర్ఫార్మర్స్ లో స్థానం సంపాదించిన టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజును శనివారం ఘనంగా సన్మానించారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అట్లూరి రామకృష్ణంరాజును శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మై టిడిపి యాప్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ యాప్ ను సమర్ధవంతంగా వినియోగిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించడం సాధారణ విషయం కాదని, ఇది కష్టపడి పనిచేసే నాయకుడి నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అట్లూరి రామకృష్ణంరాజు పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఆయన సాధించిన ఈ విజయంతో మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఇది ఇతర కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలను గుర్తించి ప్రోత్సాహించడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, పార్టీ కార్యకర్తలే బలమని ప్రతి కార్యకర్త సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడు కార్యకర్తల కష్టాలు వారికి తగిన ప్రాధాన్యత ఇస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, కోనంగి వెంకటకొండయ్య, చావా చంద్రశేఖర్, డి జి పేట మాజీ ఎంపీటీసీ జయ రావు, పునుగుపాటి రవికుమార్, ఇండ్ల శ్రీనివాసులు, పోకల మాల్యాద్రి, రష్యా నారాయణ, రేనాటి వెంకటేశ్వర్లు, వేంపాటి కాశయ్య, సందలూరి చిన్న కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

27

## సుకుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, పెన్ పవర్ ఏప్రిల్ 11: కందుకూరు పట్టణంలో టిఆర్ఆర్ కళాశాల దగ్గర్లో ఉన్న స్మశాన వాటికను విపిజి జువెలర్స్ యజమాని వేముల సుకుమార్ గుప్తా తన సొంత నిధులతో స్మశాన వాటికను కందుకూరు ఆర్యవైశ్య సంఘం సహకారంతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విపిజీ సుకుమార్ గుప్తా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్యవైశ్య సంఘం సహకారంతో స్మశాన వాటికను అభివృద్ధి చేస్తాననడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పోతురాజు మిట్ట



దగ్గర ఉన్న స్మశాన వాటికలో శవ దహనం కోసం ఒక రూమును నిర్మించారని, అదేవిధంగా ఈ స్మశాన వాటికలో కూడా నిర్మిస్తానని తెలపడం శుభ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా సుకుమార్ గుప్తాను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ మురారి శెట్టి సుధీర్ కుమార్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, ఆర్యవైశ్య నాయకులు కోటా కిషోర్ బాబు, గుర్రం అల్లూరయ్య, గుర్రం చిన్న అల్లూరయ్య , మురారిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెమలిగుండ్ల రంగనాయక స్వామి కళ్యాణం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

రాచర్ల మండలం జె పి చెరువు సమీపంలో నలమల్ల కీకారణ్యం గుండ్లకమ్మ నది ఒడ్డున వెలసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి కళ్యాణం శనివారం వేలాది భక్తుల సమక్షంలో కనులపండువు గా కమణీయంగా నిర్వహించారు. ప్రతి మాసంలో రెండవశనివారం స్వామివారికి కళ్యాణం నిర్వహించటం ఈ ఆలయ సంప్రదాయం. మిగతా శనివారాల్లో స్వామి ఆలయం తెరచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నెమలిగుండ్ల రంగస్వామి ఇరువురు దేవేరులతో ఉత్సవమూర్తులను కళ్యాణ వేదిక వద్దకు సుందరంగా అలంకరించి వేచింప చేసి అర్చకులు కల్యాణ తంతు జలిపిస్తారు. మొదట జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ ,తలంబ్రాలు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా కమణీయంగా నిర్వహిస్తారు. కళ్యాణం నే వేలాదిగా భక్తులు తిలకించి పునీతులయ్యారు. ఈ సందర్భంగా అగ్గిసేవ అద్భుతంగా నిర్వహిస్తారు, అగ్గిసేవలో వారి విన్యాసాలు అబ్బుర పరుస్తాయి.

## పొదిలిలో నాగరాజు కుటుంబానికి ఆత్మీయ ప్యాకేజీ అందించిన మానవత సభ్యులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొదిలిలో ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మరణించిన నాగరాజు కుటుంబ సభ్యులకు మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. హైదరాబాదులో నివాసం ఉంటున్న ఆవుల కృష్ణారెడ్డి, ఆయన సోదరులు ఆవుల సంజీవరెడ్డి అందించిన ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా అధ్యక్షులు కె ఎల్ల మందారెడ్డి, కార్యదర్శి బండి అశోక్, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, సంయుక్త కార్యదర్శి భూమా సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 11:**

మండల పరిధిలోని కోవూరు గ్రామంలో గల వలేటివారి పాలెం లో రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి. సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను కందుకూరు రైతు సంఘం అధ్యక్షులు ఓలేటి అక్కయ్య ఆవిష్కరించారు. అనంతరం రైతుల ఉద్దేశించి వీరారెడ్డి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లో మన రాష్ట్రానికి చెందిన ఆచార్య ఎన్జీరంగా రైతు సంఘం ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. అనంతరం రైతుల పక్షాన 90 దశాబ్దాలుగా అలుపెరగని ఉద్యమాలు చేసిందని ఫలితంగానే మన ప్రాంతంలో పొగాకు బోర్డులు ఏర్పాటు అయ్యి రైతులు పొగాకు విక్రయించగానే బ్యాంక్ ఖాతాలో నగదు పడుతుందని అంతకుముందు వ్యాపారులు గ్రామాలకు వచ్చి పొగాకు కొనుగోలు చేసి నగదు చెల్లించని సందర్భాలు, రైతులను మోసం చేసిన సందర్భాలు అనేకం కలవని అన్నారు. మరో వైపు వ్యవసాయాన్ని వదిలి రైతుల పిల్లలు ఇతర మార్గాల ద్వారా జీవనం సాగించటం రైతుల దుస్థితికి నిదర్శనం అని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేసే యువకులకు పిల్లలను ఇచ్చే వారే రాష్ట్రంలో కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని ప్రకటనలు చేస్తూ వాస్తవ రూపంలో వ్యాపారవేత్తలకు అండగా ఉంటున్నాయని లక్షల కోట్లు బ్యాంకులకు వారు కార్పొరేట్ కంపెనీలు ఎగనామం పెట్టిన ఏమి అనకుండా మాఫీ చేస్తున్నారని, రైతు పదివేల రూపాయలు అప్పు ఉన్న దారుణంగా బ్యాంకుల్లో ఎవరు ఇస్తున్నారని ఈ తేడాను రైతులు గుర్తించి తమ కుటుంబాలు బిడ్డల భవిష్యత్తు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బోసి సురేష్ బాబు మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పదివేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, శ్రీరామ్ మూర్తి, మాలకొండయ్య, శివయ్య, రాంబాబు, కోటేశ్వరరావు, ఓలేటి బాలకృష్ణ, ఓలేటి నరసింహ, గుండవరపు రమేష్, నల్లమోతు రమేష్, కల్వకూరి మాల్యాద్రి, ఓలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి -బొబ్బూరి రమేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**



సామాజిక సమాంతత్వానికి పునాది వేసిన మహానేత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక సంస్కర్త విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిన మహోన్నతుడు మహిళా సాధికారికతకు పూలే చేసిన కృషి శిరస్మరణీయమని , ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు మండల కేంద్రంలోని సి.ఎస్.పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రముఖ సామాజిక విప్లవకారుడు, సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న అసమానతలను నిర్మూలించేందుకు చేసిన కృషి ని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజ స్థాపన కోసం ఆయన తన జీవితాన్ని ధారబోశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, మాజీ మండల టిడిపి అధ్యక్షులు పాలకొల్లు వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, మండల యూనిట్ ఇన్చార్జి చావా చంద్రశేఖర్, పోకల మాల్యాద్రి, ముప్పాళ్ళ విక్రం రాజు, రేనాటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ రమణ బాబు

## పైపులో నీటి లీకేజీని సరిచేయాలని సిబ్బందికి ఆదేశం



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

మున్సిపల్ కమిషనర్ రామణ బాబు శనివారం పట్టణంలో పర్యటించారు .ఈసందర్భంగా కొప్పువారి వీధిలో రాజా హుసేన్ దర్గా సమీపంలో పైపు లైన్లో నీరు లీకేజీ అవుతుండటం గమనించి వెంటనే సిబ్బందికి ఫోన్ చేసి లొకేషన్ తెలిపి వెంటనే లీకేజీ ని అరికట్టాలని ఆదేశించారు. ఇంకా కమీషనర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు . రోజుటి మాదిరిగానే పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు . సైడ్ కాలువల్లో చెత్త , ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించవద్దని, ఇండ్లలో ఉత్పత్తి అయ్యే చేతను తడి పొడి చెత్తగా వేరుచేసి చెత్తను సేకరించే కార్మికులకు అందజేయాలని సూచిస్తున్నారు. కాకుండా మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్నులు చెల్లించేందుకు ప్రభుత్వం రాయితీలు ఏప్రిల్ 30 వరకు పొడిగించి ప్రకటించిందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని మున్సిపాలిటీ పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి-బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరు భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కో మహాత్మా గాంధీ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అని, ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని, అటువంటి వారి ఆశయాలు నేటి యువత అనుసరించి సమాజ అభిన్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి బాదుల్లా కె చంద్ర మోహన్, రాష్ట్ర మైనారిటీ విభాగము బీజేపీ కార్య వర్గ సభ్యులు షేక్ ఖాదర్ వలి షఫీ, దప్పిలి వినోద్ కుమార్ రెడ్డి కొప్పరపు నాగేశ్వర రావు,ముప్పురీ శ్రీనివాసులు, కొప్పుల నరసింహులు, వీర చక్రము, గౌడ్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

స్థానిక భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల బిజెపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉంచిన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సమాజసేవలను వివరించారు. అటువంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి మైనారిటీ నాయకులు సయ్యద్ ఖాదర్ భాష, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్న భాష, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శం



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహిళ విద్యా, దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు అందరికి ఆదర్శనియమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మహిళలు విద్యను అభ్యసించాలని అందరికి తెలిపి తన సతీమణినే ఉపాధ్యాయురాలిగా చేసి, బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించారాని అన్నారు. సమాజంలో అసమానతల అంతం కోసం స్వేచ్ఛా సమానత్వలా సాధన కోసం పాటు పడ్డారని అన్నారు. మహాత్మా జ్యోతిరావు స్ఫూర్తితో నందమూరి తారకరామారావు బిసి లకు, మహిళలకు, అణగారిన వర్గాల రాజ్యాధికారంలోభాగస్వామ్యం కల్పించారాని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూలే ఆశయ సాధన కోసం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం పాటు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలిక ఆచూకీ లభ్యం

**మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ బృందం మెరుపు వేగం!**

**నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ప్రశంసలు**



**మహారాణిపేట, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఒక చిన్నారి ఆచూకీని పోలీసులు అత్యంత వేగంగా కనిపెట్టి, సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ ఆపరేషన్‌లో మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ చూపిన చొరవ, వృత్తి నైపుణ్యం అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.తమ బాలిక కనిపించడం లేదని ఆందోళనతో తల్లిదండ్రులు మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు తీవ్రతను గుర్తించిన సీఐ దివాకర్ యాదవ్, తక్షణమే ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. స్వయంగా గాలింపు చర్యలను పర్యవేక్షిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా ఉపయోగించి గంటల వ్యవధిలోనే బాలిక ఎక్కడుందో గుర్తించారు. ఎటువంటి అపశ్రుతి కలగకుండా చిన్నారిని కాపాడి, క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ బిడ్డను మళ్ళీ చూసుకున్న తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఈ ఘటనపై స్పందిస్తూ, సీఐ దివాకర్ యాదవ్, తన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల రక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఆపదలో ఉన్న వారికి తక్షణమే స్పందిం చడంలో మహారాణిపేట పోలీసులు ఆదర్శంగా నిలిచారని సీపీ కొని యాడారు. సీఐ దివాకర్ యాదవ్ అంకితభావంతో చేసిన ఈ గాలింపు చర్యలు పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాయి.

# సమానత్వ సమాజానికి పూలే మార్గం అనుసరించాలి: సీపీ శంఖబ్రత బాగ్చి



**విశాఖపట్నం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

విశాఖపట్నం నగర పోలీసు కమిషనరేట్‌లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, పూలే చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సామాజిక చీకట్లను చీల్చుతూ అక్షర జ్యోతులను వెలిగించిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతలు విస్తరించిన కాలంలో విద్య ద్వారానే విముక్తి సాధ్యమని విశ్వసించి ఆ దిశగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. 1848లోనే తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిగా తీర్చిదిద్దడమే కాకుండా, బాలికల విద్య కోసం తొలి పాఠశాలను స్థాపించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. మహాత్మా పూలే చూపిన మార్గంలో నడుచుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించిన కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని న్యూ కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి శనివారం ఉదయం పూలమాల వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన విశిష్ట సేవలను కలెక్టర్ స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్ పీఎస్ నాయుడు పాల్గొని మహాత్మా పూలేకు నివాళులు అర్పించారు.



# ఎమ్మెల్యే ఇంటూరికి జీవితాంతం అండగా ఉంటాం

## -ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నాయకులు

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 11:**

కందుకూరు ఏఎంసి చైర్మన్ గా, మొదటిసారిగా దళిత మహిళ, సామాన్య కార్యకర్త రాయపాటి సుభాషిణికి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఎస్సీ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ నాయకులు మాట్లాడుతూ కందుకూరు మార్కెట్ కమిటీ నియామకాల్లో, తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి సామాజిక న్యాయం పాటిస్తోంది. ఓసి, బీసీలకు గతంలో చైర్మన్ గా అవకాశం కల్పించింది. ఇప్పుడు దళితులను గౌరవించి, వారికి ప్రాధాన్యం కల్పిస్తూ చైర్మన్ పదవి కట్టబెట్టడాన్ని మేము జీవితాంతం గుర్తు పెట్టుకుంటాం అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చైర్మన్ పదవి దళితులకు రిజర్వ్ అయినప్పటికీ, మమ్మల్ని ఎదగనివ్వకూడదన్న దురుద్దేశంతో కమిటీని నియమించలేదు. కానీ అందరూ సమానమైన భావనతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్టపడ్డాం. ఊరూరా తిరిగి టిడిపి గెలుపు కోసం ప్రచారం చేసాం. మా కష్టాన్ని నాగేశ్వరరావు గుర్తించారు. ఆయనపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వెనక్కి తగ్గలేదు. అలాగని దళితులలో ధనవంతులకు కాకుండా, ఒక మామూలు కార్యకర్తను ఏఎంసీ కుర్చీలో కూర్చోబెట్టారు. అలాగే ప్రస్తుతం నియమించిన కమిటీలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని ఎక్కువగా డైరెక్టర్ పదవులకు ఎంపిక చేయటం మరింత



సంతోషంగా ఉంది అని అన్నారు.జ్యోతిరావు పూలే, అంబేద్కర్, స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు వారందరి స్ఫూర్తితో, వారి బాటలో ముందుకు నడుస్తున్న వ్యక్తి ఇంటూరి నాగేశ్వరరావు అని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో కొనసాగిస్తున్నారు. చరిత్రలో గుర్తుండి పోయేలా కందుకూరు పట్టణాన్ని సర్వహంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు అని అన్నారు. ఎమ్మెల్యే కి మేమంతా అండగా ఉంటాం అని అన్నారు.ప్రజల కోసం నిరంతరం పాటుపడుతూ, అన్ని వర్గాల గుండెల్లో నిలిచిపోయిన ఇంటూరి నాగేశ్వరరావు ని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకోవడానికి మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. రాయపాటి సుభాషిణికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ , ఇతర పార్టీ పెద్దలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ నేతలు రాయపాటి శ్రీనివాసరావు, పూరిమిట్ల మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, చింతల సింగయ్య, సుదర్శి శ్యాంప్రసాద్, పులి నాగరాజు, బద్దిపూడి శిఖామణి, లింగాబత్తిన మాల్యాద్రి, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, మెండా లెనిన్ బాబు, మట్టిగుంట శ్రీనివాసరావు, చుక్కా శ్రీనివాసరావు, కరేటి గోపాల్, పున్నేపల్లి శ్రీను, కసుకుర్తి నవరత్నం, సత్తెనపల్లి కొండలరావు, చింతల మాలకొండయ్య, పర్సు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో నాగార్జున విద్యార్థుల ప్రతిభ



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 11**

పి.వి.ఆర్ అకాడమీ వారు నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో కందుకూరుకు చెందిన నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు జిల్లాస్థాయి లో బహుమతి సాధించడం సంతోషించదగ్గ విషయమని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ వి.షాలిని రెడ్డి ఒక ప్రకటనలో జిల్లాస్థాయి బహుమతి సాధించిన



విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో హ్యాండ్ రైటింగ్ నైపుణ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకొని రాష్ట్రస్థాయిలో అత్యున్నతమైన గౌరవాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ వి.మర్రెడ్డి కరణం శ్రీనివాసరావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# శ్వేత నాట్య అకాడమీ విద్యార్థులు అద్భుత భరతనాట్య ప్రదర్శన



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కనిగిరి పట్టణానికి చెందిన శ్వేత నాట్య అకాడమీ విద్యార్థులు నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా సాగి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ఆలయ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ నృత్య ప్రదర్శన భక్తి, సంప్రదాయం, కళల సమ్మేళనంగా ఆకట్టుకుంది.ప్రదర్శనలో చిన్నారులు భరతనాట్యంలోని నృత్యంలతో అభినయంతో ప్రేక్షకులను అలరించారు. సాంప్రదాయ కీర్తనలు, దేవతా స్తోత్రాలకు అనుగుణంగా చేసిన నృత్యాలు భక్తి భావాన్ని మరింత పెంపొందించాయి. ప్రతి విద్యార్థి సమన్వయంతో, క్రమశిక్షణతో ప్రదర్శన ఇవ్వడం ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మిస్ ఇండియా 2026 దీప్తి శ్రీరంగం భర్వధాజ్ ల చేతుల మీదుగా శ్వేత నాట్య అకాడమీ వ్యవస్థాపకురాలు డాక్టర్ శ్వేతా శ్రీనివాస్ కొలిశెట్టి మరియు అకాడమీకి



చెందిన చిన్నారులకు గౌరవ పురస్కారాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ కళల పరిరక్షణలో భరతనాట్యం కీలక పాత్ర పోషిస్తోందని, చిన్న వయసులోనే ఇలాంటి కళలను నేర్చుకుని వేదికపై ప్రదర్శించడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. శ్వేతా నాట్య అకాడమీ విద్యార్థులు చూపిన ప్రతిభ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెజిబివిలో ఘనంగా జయంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మండల కేంద్రమైన సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్యక్షతన శనివారం కస్తూర్బా గాంధీ మరియు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు ప్రజ్వలతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీలు, విద్యాలయ సిబ్బంది కలిసి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా మహిళల విద్య, సాధికారత కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలని వివరించారు. ఆమె త్యాగం, సేవా భావం, నిబద్ధత ప్రతి మహిళకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.అదేవిధంగా జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న కుల వివక్షలను తొలగించేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమని ఆయన చూపించిన మార్గం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు.వారి ఆశయాలను విద్యార్థినీలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఆదిత్య వర్మ బాధ్యతలు స్వీకరణ

**పాడేరు, పెన్ పవర్ ఏప్రిల్ 11**



పాడేరు ఐటిడీఏ నూతన ప్రాజెక్ట్ అధికా రిగా ఆదిత్య వర్మ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పని చేసిన తిరుమాని శ్రీపూజ నుండి ఆయన అధికా రికంగా బాధ్యతలు అందుకున్నారు. బాధ్య తలు స్వీకరించే ముందు కుటుంబ సమేతంగా మోదకొండమ్మ ఆల యాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడీఏ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పరిపాలనాధికారి హేమలతతో పాటు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిత్య వర్మ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో సేవ చేసే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. పారదర్శక పరిపాలనతో గిరిజనుల సమస్యలను సత్వర పరిష్కారం చేసే దిశగా పనిచేస్తానని వెల్లడించారు.

# అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా తిరుమాని శ్రీపూజ బాధ్యతల స్వీకరణ

**అల్లూరి జిల్లా, పెన్ పవర్ ఏప్రిల్ 11**




అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా తిరుమాని శ్రీపూజ శనివారం కలెక్టరేట్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ఐఏఎస్ బదిలీల్లో భాగంగా ఆమెను ఈ పదవికి నియమిం చారు. అంతకు ముందు ఆమె ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా సేవలందించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**విశాఖపట్నం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహాత్మా జ్యోతిరావు పూలేకు రాష్ట్ర మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు గణబాబు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఘన నివాళుర్పించారు. పూలే జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ల మీటింగు హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు, బీసీ వెల్ఫేర్ అధికారిణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

**నెల్లూరు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా... త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని



ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ -- 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా,

సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత... గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

**తిరుపతి, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది.పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ స్థానాలతో పాటు ఉమ్మడి జిల్లాలో మరో లోక్ సభ స్థానం కూడా పెరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి రెండు పార్లమెంట్ స్థానాలు ఎస్సీ రిజర్వ్డ్ కావడంతో కొత్తగా ఏర్పడే పార్లమెంట్ స్థానం జనరల్ కేటగిరీ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాల కీలక నేతలు ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లాల విభజనతో ఇప్పటికే మూడు ముక్కలైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇప్పుడు నియోజకవర్గాల పెంపుతో పొలిటికల్ పవర్‌హౌస్‌గా మారబోతోంది. ఈ మార్పులు ఏ పార్టీకి కలిసి వస్తాయి? పాత నియోజకవర్గాల సరిహద్దులు ఎలా మారుతాయి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది.

# జనారణ్యంలోకి జంతువులు

**కర్నూలు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ–వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

## వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.

బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే... వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

# రాజ్యసభ రేసు భారీగా పెరుగుతున్న ఆశావహులు



**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను

పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

# టీడీపీలో ధర్డ్ జనరేషన్..3.0

**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ౹ణూ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ౹ణూ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం



సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం వీఎ ౹ణూ యాప్‌ను సమర్థవంతంగా ఐ

వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అభిషేక్-హెడ్ తుఫాన్ బ్యాటింగ్.. పంజాబ్ కింగ్స్ టార్గెట్ ఎంతంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరుగుతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ పంజా విసిరింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఎస్ఆర్?హెచ్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకరమైన బ్యాటింగ్ తో విరుచుకుపడగా, మరోవైపు హెడ్ మాత్రం బౌండరీలు బాదుతూ పంజాబ్ బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. ఈ క్రమంలో అభి ఫాస్టెస్ట్ 50 అందుకున్నాడు. 18 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడీ లెఫ్ట్ హ్యాండర్. అతని దెబ్బకు సన్ రైజర్స్ హైదరాబాద్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలో శశాంక్ సింగ్ బౌలింగ్ లో ఈ ఓపెనర్లు ఇద్దరు పెవిలియన్ కి చేరుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. కానీ 9వ ఓవర్ వేసిన శశాంక్ సింగ్ బౌలింగ్ లో ఫస్ట్ బంతికే ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 5 ఫోర్లు 1 సిక్సులతో 38 పరుగులు) అవుట్ అయ్యాడు. హాఫ్ సెంచరీతో చెలరేగిన అభిషేక్ శర్మ (28 బంతుల్లో 5 ఫోర్లు 8 సిక్సులతో 74 పరుగులు)ని కూడా అదే ఓవర్లో శశంక్ వేసి స్లో బాల్ కి వికెట్ ఇచ్చేసి అభి పెవిలియన్ కి చేరుకున్నాడు. దీంతో ఒకే ఓవర్లో రెండు వికెట్లు నష్టపోయి ఇబ్బందుల్లో పడింది.

అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ సన్ రైజర్స్ జట్టు నెట్ రన్ రేట్ తగ్గకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశారు.. ఈ క్రమంలో అర్షదీప్ బౌలింగ్ లో డీప్ వికెట్ మీదుగా ఆడిన భారీ షాట్ కి బౌండరీ లైన్ దగ్గర మార్కో యాన్సెన్ క్యాచ్ పట్టడంతో ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్ ఇషాన్ ( 17 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్సుతో 27 పరుగులు) మైదానం వీడాడు. తర్వాత పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో అనికేత్ వర్మ-- క్లాసెన్ సుమారు 2 ఓవర్ల పాటు నెమ్మదిగా బ్యాటింగ్ చేశారు.

ఇక 16వ ఓవర్ నుంచి మళ్లీ బ్యాటింగ్ లో ఆరెంజ్ ఆర్మీ దూకుడు పెంచింది. యుజేంద్ర చాహల్ వేసిన మొదటి బంతిని సిక్స్, మూడో బాల్ ని ఫోర్ కొట్టి మంచి ఊపుమీదున్న అనికేత్ వర్మ (18) రనౌట్ అయ్యాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన సలీల్ ఆరోరా పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. కేవలం 9 రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. ఇక చివర్లో క్లాసెన్ కూడా పెవిలియన్ కి చేరడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 219 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ ముందు 220 పరుగుల టార్గెట్ ఉంది. పంజాబ్ బౌలర్లలో శాశంక్ సింగ్, అర్షదీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీసుకోగా, జేవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.

# చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య కీలక మ్యాచ్.. ఈ పోరులో ఎవరు గెలుస్తారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి టోర్నీలో ఖాతా ఓపెన్ చేయాలని ఎల్లో ఆర్మీ చూస్తుండగా.. చెన్నపై విజయం సాధించి గుజరాత్ పై ఒక్క రన్ తేడాతో ఓడిన బాధని దిగమింగుకోవాలని చూస్తుంది. దీంతో ఈ రెండు జట్లకి మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. చెన్నై సూపర్ కింగ్స్ : ఈ సీజన్‌లో చెన్నై ఆటతీరు ఫ్యాన్స్ ని తీవ్ర నిరాశకు గురి చేస్తుంది. ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయిన సీఎస్‌కే, బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతోంది. ఫామ్ కోల్పోయిన సంజూ శాంసన్ ఈ మ్యాచులో ఎలా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. జట్టుకు ఊరటనిచ్చే విషయం ఏమిటంటే, విధ్వంసకర బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి రావడం. అతని రాకతో సీఎస్‌కే బ్యాటింగ్ లైనప్ మరింత బలోపేతం కానుంది.

ఢిల్లీ క్యాపిటల్స్ : అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. గత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన పోరులో కేవలం ఒకే ఒక్క పరుగుతో ఓడిపోయినప్పటికీ, ఆ జట్టు ఆత్మవిశ్వాసం ఏమాత్రం తగ్గలేదు. డేవిడ్ మిల్లర్ గత మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినప్పటికీ తృటిలో విజయాన్ని దక్కించుకలేకపోయారు.

**పిచ్ రిపోర్ట్:**

సాధారణంగా చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుంది, కానీ ఇటీవలి కాలంలో ఇక్కడ భారీ స్కోర్లు నమోదు అవుతున్నాయి. బ్యాటర్లకు స్వర్గధామంగా మారిన ఈ పిచ్‌పై మరోసారి పరుగుల వరద పారే ఛాన్స్ ఉంది. ఈ ఫ్లాట్ ట్రాక్‌పై టాస్ గెలిచిన జట్టు భారీ స్కోరు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది.

**ఎవరు గెలుస్తారంటే?**

ప్రస్తుత ఫామ్ ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకే విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిని గెలిచిన ఢిల్లీ, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే వారు మూడో స్థానానికి వెళ్తారు. కానీ డెవాల్డ్ బ్రెవిస్ రాకతో చెన్నై కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.



# ఒకరితోనే డేటింగ్ అతడితోనే పెళ్లి!



ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి వ్యక్తిగత జీవితంపై పూర్తి క్లారిటీతో ఉందా? అంటే అవుననే అనాలి. నేటి తరం యువత డేటింగ్ సంస్కృతిపై భిన్నమైన అభిప్రాయాలతో ఉన్నప్పటికీ కృతి మాత్రం పాత తరం విలువలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చింది. తాను ఎవరితోనైనా డేటింగ్ చేస్తే? అది కేవలం పెళ్లి కోసమే ఉంటుందని ఒకరితోనే ప్రేమ.. అతడితోనే జీవితం అనే సూత్రాన్ని తాను నమ్ముతానని వెల్లడించింది. ఈ వ్యాఖ్యలు ఆమెలోని పరిణతిని, సంప్ర దాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతున్నాయి. ప్రేమ , పెళ్లి విషయంలో కృతి శెట్టికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉన్నట్లు కనిపిస్తుందని ఆమె మాటలతో అర్థమవుతుంది. ప్రస్తుతానికి కృతిశెట్టి దృష్టి సినిమాలపైనే ఉందని మరో ఐదేళ్ల వరకు ప్రేమ లేదా పెళ్లి అనే ఆలోచనే తన దరిదాపుల్లోకి రాదని స్పష్టం చేసింది. ఐదేళ్ల తర్వాత మాత్రమే తన వ్యక్తిగత జీవితం గురించి ఒక నిర్ణయం తీసుకుంటానని అప్పటి వరకు తన శక్తిని, సమయాన్ని నటనకే కేటాయిస్తానని పేర్కొంది. ప్రేమ అనేది ఒక బాధ్యత అని సరదా కోసం చేసే పని కాదని కృతి అభిప్రాయపడింది. తాను పెళ్లాడబోయే వ్యక్తి తనను అర్థం చేసుకునేవాడై, తన వృత్తిని గౌరవించే వాడై ఉండాలంది. డేటింగ్ పేరుతో సమయాన్ని వృథా చేయడం కంటే ఒకే వ్యక్తితో బలమైన బంధాన్ని ఏర్పరచుకోవడమే ఉత్తమమని అమ్మడు నమ్ముతోంది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఇంతటి స్థిరమైన ఆలోచనలు కలిగి ఉండటం విశేషం. కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి స్పష్టత ఉండటం వల్ల వృత్తిపరంగా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంది. చాలామంది నటీమణులు కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు రూమర్ల బారిన పడుతుంటారు. అయితే కృతి శెట్టి ముందే ఇలాంటి ప్రకటన చేయడం ద్వారా అనవసరమైన గాసిప్స్‌కు చెక్ పెట్టినట్లయింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు దక్కించుకుంటున్న మంగళూరు భామ నటనతో ప్రేక్షకులను మెప్పించడమే పరమావధిగా భావిస్తుంది. కృతి శెట్టి కెరీర్ పై ఉన్న స్పష్టతతో ఇటు నిర్మాతలకు, అటు అభిమానులకు ఒకరకమైన భరోసా ఇచ్చినట్లే. ఐదేళ్ల పాటు కేవలం వెండితెరపైనే కనిపిస్తానని చెప్పడం ఆమె అంకితభావాన్ని సూచిస్తోంది. దీంతో నిర్మాతలు నిశ్చింతగా సినిమాలు చేసుకోవచ్చు. కృతి శెట్టి ఫాలోవర్స్ అమ్మడి కోస ప్రయత్నాలు చేయోచ్చు. ఈ బ్యూటీ నటించిన ఎల్ ఐ కె సినిమా కొన్ని గంటల క్రితమే రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయంపై అమ్మడు చాలా ఆశలే పెట్టుకుంది. అలాగే తెలుగులోనూ ఓ అగ్ర హీరో ప్రాజెక్ట్ కు సైన్ చేసింది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com